విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 12, జనవరి 2023

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఎఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి సంయుక్తంగా డిమాండ్ చేశారు.విశాఖ ఉక్కును ప్రభుత్వమే నిర్వహించాలని ఈ నెల 23,24,25 తేదీల్లో సీపీఐ, ఎఐటీయుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళన కార్యక్రమాల గోడ పత్రికలను బుధవారం ఆపార్టీ నాయకులు విడుదల చేశారు.జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పోరాడిన 32 మంది తమ ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. రూ.3 లక్షల కోట్లు విలువైన ఆస్తులున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేవలం 20 వేల కోట్ల రూపాయలకు కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేయడం దారుణమన్నారు.బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలను అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తోందని విమర్శించారు.విశాఖ ఉక్కు ఉద్యమాన్ని కార్మికులు 700ల రోజులుగా కొనసాగిస్తున్నా పాలకట్ట ప్రభుత్వాలకు చీమకుట్టినట్టైనా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో వైసీపీ ఎంపిలు ఓవైపు విశాఖ ఉక్కు ఉద్యమానికి మద్దత్తు ఇస్తూనే మరో వైపు కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలకుతున్నారని విరుచుకు పద్దారు.విశాఖ ఉక్కు

పరిశ్రమ సాధన కోసం ఈ నెల 23 న కళ్యాణదుర్గం,24 న గుంతకల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.25 జిల్లా కలెక్టరేట్ వద్ద దీక్షలు నిర్వహించడమే కాకుండా 27 న విశాఖలో లక్ష మందితో కార్మిక గర్జన నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలకు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్మికులు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరై పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,కార్యదర్శి శ్రీనివాసులు,ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు రమేష్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు చాంద్ భాష,గాదిలింగ,ఖాజా, నాయకుడు అక్బర్ భాష తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకై పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: గుత్తి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. చిరంజీవి హాజరై మాట్లాడారు. వేల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అయిపోగానే డిగ్రీ చదువుకోవడానికి గుంతకల్లు అనంత

పురం కు ప్రతిరోజు అవస్థలు పడుతూ డిగ్రీ విద్యను చదువుకోడానికి వెళ్తున్నారని అన్నారు.. ప్రైవేట్ కళాశాలలో ఫీజులు కట్టలేక,ముఖ్యంగా అమ్మాయిలు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక ఇంటర్మీడియట్ అయిపోగానే చదువు మానేసే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.గతంలో అనేకసార్లు ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఇంతవరకు స్పందన లేదన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉద్యమం కు విద్యార్థులు అందరూ పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ఆర్ వెంకట్ నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్, చైతన్య, చిన్న, భాస్కర్, ఈశ్వర్, రాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర-విడపనకల్లు: ఆరేళ్లలోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందుతుందా లేదా అని పాల్తూరు గ్రామ సర్పంచ్ బ్యాలారాణీ బుధవారం గ్రామంలో అంగన్వాడి 5, 6 సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ రికార్డులను తనిఖీ చేశారు సకాలంలో సేవలు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు క్షేత్రస్థాయిలో అందించాలని సర్పంచ్ బ్యాలారాణీ అంగన్వాడీ టీచర్లు ఆయాలకు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో బుధవారం ఇన్నర్ విల్ క్లబ్ త్రిష్లా బన్సాలి ఆధ్వర్యంలో 100 మంది పారిశుద్ధ కార్మికులకు జిల్లా చైర్మన్ మాధవి దేవి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. దాత డి.దినేష్ బన్సాలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్రిష్లా బన్సాలి మాట్లాడుతూ ప్రాణాలు లెక్కచేయకుండా రోడ్ల డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ కార్మికులు కష్టపడుతున్నారని వారికోసం చిరుకానుకగా చీరలు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు, మహిళ పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను నివారించాలని అలాగే దాడులు చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులను తక్షణమే నమోదు చేయాలని అనంతపురం జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడుని బుధవారం అనంతపురంలో కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం రాజు తెలిపారు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పిగిరి లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మరియు రాయలసీ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, ఉరవకొండ తాలూకా అధ్యక్షుడు రాంపురం చెన్నప్ప, ఉరవకొండ తాలూకా గౌరవ అధ్యక్షుడు ఎం గంగాధర్, ఉరవకొండ తాలూకా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్ తదితరులు వినతిపత్రం అందజేశారు.

చిరువ్యాపారులకు ఆసరా

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలో ఇందిరా స్త్రీ శక్తి భవనంలో జగనన్న తోడు ఆరో విడత క్రింద లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను బుధవారం ఎంపీపీ కరణం పుష్పావతి భీంరెడ్డి, జడ్పిటిసి హనుమంతు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో ఆంజనేయులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. చిరు వ్యాపారులకు, సాంప్రదాయ వృత్తులు వారికి ఆరో విడత కింద 10వేలు చొప్పున కొత్తగా 444 మంది సభ్యులకు 44 లక్షల 40 వేల రూపాయలు కొత్తగా మంజూరు కావడం జరిగింది. అదేవిధంగా 339 మంది సభ్యులకు ఇంతకు ముందు తీసుకున్న వారికి వడ్డీ మాఫీ కింద 79 వేల రూపాయలు తిరిగి వారి అకౌంట్లోకి జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి తిమ్మారెడ్డి, ఎంపీటీసీలు తిమ్మరాజు, ఓబులేష్, విడపనకల్ ఉపసర్పంచ్, యానిమేటర్లు, జగనన్న తోడు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పుప్పాల గ్రామంలో పొలంబడి

విశాలాంధ్ర-యాడికి: మండల పరిదిలోని పుప్పాల గ్రామంలో బుధవారం ఎఓ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ ఓ మహబూబ్ భాషా రైతులకు వేరుశనగ పంటలో తీసుకోవలసిన మెళకువలు గురించి వివరించారు. పూత దశలో జిప్సం వేయడం వల్ల వూడలు బాగా దిగి నాణ్యమైన విత్తనాలు ఏర్పడి మంచి దిగుబడులు పొందవచ్చుని, ఎరువులకు బదులు ఘన జీవామృతం వాడినట్లైతే ఖర్చు తక్కువ భూసారం పెంపొందించు కోవచ్చని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు త్రిపుర, పుప్పాల గ్రామ రైతులు పాల్గొన్నారు.

వెంకటస్వామి మృతికి నివాళి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని మాలాపురం గ్రామంలో సి.వెంకటస్వామి (65) తన టీవీఎస్ ద్విచక్ర వాహనంపై ఇంటి వద్ద నుండి వస్తున్న సమయంలో ప్రధాన రోడ్డుపైకి రాగానే విడపనకల్ గ్రామానికి

చెందిన మురళి లగేజ్ ఆటో ఢీ కొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. బుదవారం ఈ విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా ఖోఖో జిల్లా ప్రెసిడెంట్ వై. భీంరెడ్డి, విడపనకల్లు మాజీ ఎంపిపి రమణరెడ్డి , సి. వెంకటస్వామి పార్థివదేహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైసీపీ నాయకులు సి. కేశన్న, సి. గోపాల్, డీలర్ రవి, గురుస్వామి, వేంకటేష్, ప్రహ్లాద్, లక్ష్మన్న, రాజస్వామి, ధనుంజయ ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై దశల వారి పోరాటాలు

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: మాట తప్పను, మడమ తిప్పను నినాదంతో మూడున్నరేళ్ల కిందట అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ పేద, దళిత , బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల లక్ష్యంగా దాడులు చేస్తూ తన వైఫల్యాలను చాటుకుంటున్నాడని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆరోపించారు. కళ్యాణదుర్గం లో బుధవారం సిపిఐ తాలూకా కార్యవర్గ సమావేశం వై. గోపాల్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి , జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గం కార్యదర్శి గోపాల్, హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లాలో రమీజా అనే మైనార్టీ మహిళ పింఛన్ అడిగిన పాపానికి దాడి చేసి కాళ్లతో తన్నించ్చాడని గుర్తు చేశారు. కందుకూరు , గుంటూరు నగరాల్లో చంద్రబాబు పర్యటన లో పోలీసుల వైవల్యాన్ని చాటి చెబుతూ అక్కడ ప్రమాదాలు జరిగాయని దీన్ని అలుసుగా తీసుకొని బ్రిటిష్ నాటి చట్టాలను తెరపైకి తెచ్చి రాష్ట్రంలో ప్రతిపక్షాలు ర్యాలీలు సమావేశాలు పెట్టకూడదంటూ చీకటి జీవో నెంబర్ వన్ తెచ్చాడని ముఖ్యమంత్రి పై మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్న ముఖ్యమంత్రి నిరంకుశ వైఖరిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ జీవో నెంబర్ 1 పై హైకోర్టులో అప్పీల్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.. వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలపై భారత కమ్యూనిస్టు పార్టీ రెండు నెలల పాటు దశల వారి పోరాటాలు నిర్వహిస్తున్నట్లు జాఫర్, నారాయణ స్వామిలు వెల్లడించారు.. ఇందులో భాగంగా రాష్ట్రంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన నిర్మాణాలు , జగనన్న కాలనీలో మౌలిక వసతులపై ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.. జగనన్న కాలనీల పేరుతో 30 లక్షల మందికి ఒక సెంటు, ఒకటిన్నర సెంటు స్థలాలు ఇచ్చి ఏ మూలకు సరిపడకుండా ఇళ్ల నిర్మాణం జరగకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. మూడున్నరేళ్లలో ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయకుండా చాలీచాలని నిధులతో పేదలకు మరింత భారాన్ని మోపినాడని ఆరోపించారు. పక్కా ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు లబ్ధిదారునికి అందించి ,, సిమెంటు ఇసుకను కూడా ఫ్రీగా అందివ్వాలని డిమాండ్ చేశారు.. జనవరి 10 , 20 తేదీల మధ్య టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు జగనన్న కాలనీలోని లబ్ధిదారులతో సిపిఐ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం చేస్తామన్నారు.. ఈనెల 30న రౌండ్ టేబుల్

సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఫిబ్రవరి 6న లబ్ధిదారులతో సదస్సులు నిర్వహించి కలెక్టర్లకు అర్జీలు ఇప్పిస్తామన్నారు . ఫిబ్రవరి 2న విజయవాడలో మహా ధర్నా చేస్తామని ప్రకటించారు . గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హెూదా అంశంపై ఊకుదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు.. ప్రత్యేక హెూదా రాష్ట్రానికి వస్తే కేంద్ర ప్రభుత్వ సంస్థలు రాయితీతో కూడిన పథకాలు అమలు అవుతాయని ఫలితంగా నిరుద్యోగం తీరుతుందని గుర్తు చేశారు . విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జనవరి 20 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జగన్ వైఫల్యాలపై బస్సు యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో యువత విరివిగా పాల్గొనాలని కోరారు. 32 మంది బలిదానాలు చేస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అయిందని గనులు ఖనిజాలు లేకపోయినా వేల కోట్ల రూపాయలు లాభాలు అర్జిస్తున్న స్టీల్ ప్లాంట్ ను కేవలం 20వేల కోట్లకు ఆదానికి అమ్మ చూపుతున్న కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాలు కొనసాగిస్తామని గుర్తు చేశారు . విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయుసి గత రెండేళ్లుగా ఉద్యమం చేపడుతుందని జనవరి 27న మహా గర్జన చేస్తున్నామన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పార్టీని విస్తరించడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నాయకులు వెల్లడించారు కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మహదేవ్, నాయకులు నరసింహులు, నాగరాజు నాయక్ , హరిదాసు, ఓంకార్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గల పోటీలు

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని శ్రీ వాణీ విద్యానికేతన్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కార స్పాండెంట్ రఘు రాములు పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. సరిత, శైలజ, భారతి విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో బహుమతులను ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

చందన గ్రామంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని చందన గ్రామంలో వైద్యాధికారి ఈ.కే.దేవరాజన్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కే దేవరాజన్ 60 మంది గ్రామస్తులకు మధుమేహం, రక్తపోటు, బరువు తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం కిల్కారి యాప్ ద్వారా చరణ వాసిలో గర్భవతులకు ఆరోగ్య సమస్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాల వివరాలు ఆడియో మెసేజ్ ద్వారా సమాచారం పొంది తమ ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చని ఆరోగ్యపర్యవేక్షకుడు జె. షబ్బీర్ తెలిపారు.

పథకాలు అర్హులకు చేరడం లేదు

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రభుత్వం కళ్లు మూసుకొని పిల్లి పాలు తాగుతున్నట్టుగా పరిపాలన ఎవరు చూడలేదన్నట్టుగా పాలన జరుగుతుందని అర్హులైన లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో పథకాలు చేరడం లేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి

ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో శాఖ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగస్తులను మరోపక్క పింఛను లబ్ధిదారులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాఖా కార్యదర్శులకు సూచించారు ఈ కార్యక్రమాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ , మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసీ కులాయప్ప, మహిళా సమాఖ్య నియోజవర్గం కార్యదర్శి రామాంజినమ్మ, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు దేవేంద్ర, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, నాయకులు గద్దం వెంకటేశులు,మల్లయ్య,పుల్లయ్య ,బాబా,దౌలా, షబ్బీర్ ,నందు,చితాంబరం,లింగ, పాల్గొన్నారు.

పరిశోధన విప్లవాత్మక మార్పులకు నాంది

విశాలాంధ్ర- జె ఎన్ టి యు ఏ: అధ్యాపకులు పరిశోధన విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ పేర్కొన్నారు. బుధవారం ఇంజనీరింగ్ కళాశాలలో రైటింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ గ్రాండ్ ప్రపోజల్ పై అధ్యాపకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపకులపతి మాట్లాడుతూ పరిశోధన ప్రతిపాదనలోని వివిధ ఇబ్బందులను ఎలా అధిగమించాలో ఈ వర్క్ షాపు ఎంతో దోహద పడుతుందని తెలిపారు. వివిధ పండింగ్ ఏజెన్సీలకు ఎలా దరఖాస్తు చెయ్యాలో రీసోర్స్ పర్సన్ వివరిస్తారని తెలిపారు. అధ్యాపకులు పరిశోధనల యొక్క గ్రాంట్స్ పొందడం వలన యూనివర్సిటీ యొక్క అబివృద్ధికి ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ప్రతి ఒక్క అధ్యాపకుడు తప్పని సరిగా పరిశోధన గ్రాంట్స్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్ గా డాక్టర్ రాజీవ్ కె. తాయల్, సైంటిస్టు జి. డిపార్ట్ మెంట్ అఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ, న్యూడిల్లీ మాట్లాడుతూ పరిశోధన ప్రతిపాదనలు వివిధ పండింగ్ ఏజెన్సీలకు ఎలా పంపాలో వివరించారు. రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ జి.ఆర్. ప్రసాద రాజు , (డిపార్ట్ మెంట్ అఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ) , డైరెక్టర్ ఆచార్య ఆర్. పద్మ సువర్ణ , కళాశాల వైస్ ప్రిన్సిప ఆచార్య ఆర్. భవాని, అనంతపురము ఇంజినీరింగ్ కళాశాల, పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల , కలికిరి ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పద్ధతి మార్చుకోకపోతే ఖబడ్దార్

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఇరానీ కాలనీలో డి ఎస్ పి నర్సింగప్ప ఆధ్వర్యంలో గుంతకల్లు వన్ టౌన్ సిఐ

రామసుబ్బయ్య అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మన రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ ఇతర రాష్ట్రాల పోలీస్ స్టేషన్ పరిదుల్లో గుంతకల్ టౌన్ ఇరానీ కాలనీవాసులు పలు దొంగతనాలకు పాల్పడుతూ అక్కడ ఉన్నటువంటి పలు సీసీ కెమెరాలలో రికార్డు కావడంతో అక్కడి పోలీసులు సరియైన ఆధారాలతో ఇక్కడికి వచ్చి ఇరానీ కాలనీలో నివాసం ఉన్నటువంటి వారిని స్థానిక పోలీసుల సహాయంతో ఇక్కడి నుంచి పట్టుకొని పోవడం జరిగిందన్నారు. కావున కొన్ని నెలల క్రితం స్వయానా అనంతపురం జిల్లా ఎస్పీ మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఒక మంచి అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయినా కూడా మీలో ఎలాంటి మార్పు రానందువలన ఇక నుంచి పద్ధతి మార్చుకోవాలని అలా కాకుండా పద్ధతి మార్చుకోకుండా ఉన్నటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు.

వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాలను బుధవారం ఉరవకొండలో వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వడ్డెర్ల కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని, అలాగే ఉరవకొండ పట్టణంలో ఓబన్న విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని, వడ్డెర్లకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలనిపేర్కొన్నారు. ఉరవకొండలో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి 30 సెంట్లు స్థలం ఇవ్వాలని, వడ్డెర్ల ఫెడరేషన్కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 1000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉరవకొండ తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అంతకముందు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ కూడా నిర్వహించారు. వడ్డెర్ల కుల సంఘం నాయకులు ప్రభాకర్ శంకరయ్య,గంగరాజు, లాలు స్వామి,చినబాబు పెద్ద సంఖ్యలో వడ్డెర్లు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కోన రోడ్డులోని శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా రంగవల్లుల పోటీలలో విద్యార్థినులు ఉత్సాహంగా బుధవారం పాల్గొన్నారు. ఈ సంబరాల్లో భాగంగా భాగంగా విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయక వేషధారణలో పాల్గొన్నారు. రంగవల్లుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ వి. రంగారెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మిస్ వై. శైలజ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు

గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

విశాలాంధ్రబ్యూరోఅనంతపురము: జిల్లాల విభజన తర్వాత తొలిసారిగా జరుపుకోనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని జిల్లా కలెక్టర్ అధికారులతో పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహ ణపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సమీక్ష సమావేశం

నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోవిడ్ ఆంక్షలు లేనందున గత రెండు మూడేళ్లతో పోలిస్తే ఎక్కువగా హాజరయ్యే సాధారణ ప్రజానీకాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, డీఆర్వో గాయత్రీ దేవి, ఆస్సెట్ సీఈవో కేశవనాయుడు, ఏఆర్ ఏఎస్పీ హనుమంతు, ఆర్డీవో మధుసూదన్, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అనంతపురం జిల్లా వడ్డెర సంఘ అధ్యక్షుడు రామకృష్ణ, లక్ష్మన్న డిమాండ్ చేశారు. బుధవారం బొమ్మనహాళ్ళలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 216వ

జయంతి వేడుకలు మండల వడ్డెర్ల సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి జరుపుకున్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఏమాత్రం ఎదుగుదల లేదన్నారు. వడ్డెర్ల సంఘం రాయదుర్గం తాలూకా నాయకులు వడ్డే వన్నూరప్ప, వడ్డే రాముడు, దురదప్ప, వడ్డెర్ల సంఘం మండల అధ్యక్షులు శాంత్ కుమార్, ఉపాధ్యక్షులు మధు, ప్రతాప్, మల్లికార్జున, రమేష్, వంశి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలో వివిధ గ్రామాల్లో చిరు వ్యాపారస్తులు జగనన్న తోడును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పద్మా చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఎం సురేఖ తెలిపారు. మండల కేంద్రమైన బొమ్మనహాళ్ లో వైకెపి

కార్యాలయంలో జగనన్న తోడు ఆరో విడత క్రింద లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను బుధవారం ఎంపీపీ పద్మచంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, ఏపీఎం సురేఖ చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. చిరు వ్యాపారులకు, సాంప్రదాయ వృత్తులు వారికి ఆరో విడత కింద 10వేలు చొప్పున కొత్తగా 361మంది సభ్యులకు అందజేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఇచ్చిన హామీలను అమలు చేసిన చరిత్ర లేదు, కానీ మన వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా పార్టీలకు, కులమతాలకు అతీతంగా అమలు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర గట్ట సర్పంచ్ యోగేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, చంద్రశేఖర్ రెడ్డి, సీసీలు కాజన్న, గౌసిద్దప్ప, తిప్పేస్వామి, ఎర్రి స్వామి, యానిమేటర్లు, జగనన్న తోడు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ ను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి గీత భార్గవి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఏలంజి గ్రామంలో వైద్యాధికారి గీత భార్గవి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీసియన్ కార్యక్రమం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు ,బిపి, సుగర్, గుండే జబ్బులు ,పక్షవాతం ,వ్యాధి గ్రస్తులకు రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడం జరిగింది. హెల్త్ సూపర్వైజర్ ఉమాదేవి, ఎం.ఎల్ హెచ్ పి బాలాజీ, ఏఎన్ఎం నాగరత్నమ్మ, ఆరోగ్య కార్యకర్త వెంకట రమణ, ఆశ వర్కర్లు నాగమణి పాల్గొన్నారు.

15లోపు ఈకేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర-విడపనకల్లు: 15వ తేదీలోపు రైతులు తప్పకుండా ఈ కైవేసి నమోదు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య బుధవారం ఉండబండ గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలో పిఎం కిసాన్ సంబంధించిన ఈకైవైసీ పై రికార్డులను పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రైతుకు ప్రతి ఏటా పంటల పెట్టుబడులకు వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా రూ. 13,500 అందిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. కేంద్ర పిఎం కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా సంవత్సరానికి మూడు విడుతలుగా రూ.6వేలు జమా చేస్తుందన్న విషయం తెలిసిందేనన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, గురువారం 12, జనవరి 2023

మున్సిపల్ బడ్జెట్‌తో పటణాభివృద్ధి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్ : 2023-24 సంవత్సరపు నూతన బడ్జెట్ తో పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశలో

నడిపేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం బడ్జెట్ సమావేశమును కౌన్సిలర్ల నడుమ చైర్మన్ తో పాటు కమిషనర్ మల్లికార్జున నిర్వహించారు. తొలుత మున్సిపల్ జేఏవో శ్రీనివాసులు ప్రత్యేక బడ్జెట్ అంశాలను కౌన్సిల్ సభలో చదివి, వినిపించారు. అనంతరం గత సంవత్సరం బడ్జెట్ ఈ సంవత్సరం బడ్జెట్లో గల పూర్తి వివరాలను తెలియజేస్తూ, బడ్జెట్లో గల అనుమానాలను కూడా నివృత్తి సంవత్సరానికి 37,52,77,673 రూపాయలు అంచనాలు ఉండగా, 2023-24 సంవత్సరానికి రూ. 50,71,98,840 లా బడ్జెట్ అంచనాలను పొందుపరచడం జరిగింది. అనంతరం బడ్జెట్ వివరాలను తెలుపుతూ ప్రారంభ నిల్వ రూ.26,07,06498, రెవెన్యూ క్యాపిటల్ వసూళ్లు రూ.56,00,66,350, రెవెన్యూ క్యాపిటల్ ఖర్చు రూ.50,71,98,840, కాగా ముగింపు నిల్వ రూ.31,35,74,008 బడ్జెట్ను తయారు చేసినట్లు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి డిఇలు వన్నూరు స్వామి కృష్ణారావు మేనేజర్ ఆనంద్ ఏఈలు ప్రతాప్ హరీష్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - హిందూపురం: హిందూపురం పట్టణ సమితి సీ పీ ఐ ఆధ్వర్యంలో

బుధవారం సభ్యత్వం నమేదు కార్యక్రమం నిర్వహించారు. సీపిఐ నాయకుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తిసుకోచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలన్నారు. జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ హైకోర్టులో ఫీల్ వేయటం హర్షించదగ్గ విషయమని, ప్రతిపక్ష పార్టీలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్ననూ, రాష్ట్ర ప్రభుత్వం మొండిగా పోవటం సరైన పద్ధతి కాదని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెలాఖరు వరకూ చేపడుతున్నట్లు తెలిపారు. పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీ ఆశయాల కోసం సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసే వారెవరైనా సరే సిపిఐ సభ్యత్వం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు చలపతి, గోవిందరెడ్డి, కృష్ణ, రాధమ్మ, అంజి,వసీం,చాంద్ బాషా, అల్తాఫ్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండలంలో విచ్చలవిడిగా జరుగుతున్న పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా పై దృష్టి సాధించాలని అనంతపురం రేంజ్ డీఐజీ ఎం. రవి ప్రకాష్ స్థానిక పోలీసులకు

సూచించారు. బుధవారం డిఐజి సోమందేపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, తదితర అంశాలను సమీక్షించారు. వివిధ నేరాల్లో సీజ్ చేసిన వాహనాలతో పోలీసు స్టేషన్ ఆవరణ నిండి ఉండటంతో తక్షణమే ఆ వాహనాలను నెలలోపు చట్టపరిధిలో డిస్పోజల్ చేయాలని ఎస్సైను ఆదేశించారు. పురోగతి లేని కీలకమైన కేసులలో భాగంగా 2017 సంవత్సరంలో జరిగిన గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసు,2019 లో జరిగిన దోపిడీ కేసులను త్వరితగతిన ఛేదించాలన్నారు. ఈ రెండు కేసుల ఛేదింపు కోసం వేర్వేరుగా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీకి డి.ఐ.జి సూచించారు. పోలీసు ప్రతిష్ట పెంచేలా అందరూ పని చేయాలే తప్ప అక్రమాలు, అవినీతి ఆరోపణల జోలికెళితె ఎవర్నీ ఉపేంక్షించమని హెచ్చరించారు. ఛీటింగ్, ఫోర్జరీ మరియు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై విజయ్ కుమార్ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వైసీపీ నాయుకులు

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, అనంతపురం జిల్లా ఇంచార్జ్

మంత్రి పెద్దారెడ్డి రామచంద్ర రెడ్డిని బుధవారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం లోని తన స్వగృహంలో వైకాపా నాయకులు లాయర్ గోపీనాథ్, సర్పంచ్ ప్రకాష్, బోజేగౌడ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపి పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం మడకశిర నియోజకవర్గం రాజకీయ స్థితిగతుల గురించి వారికి పూర్తిగా వివరించారు. ఆయన విని సానుకూలంగా స్పందించారు.

పాత్రికేయుడికి పరామర్శ

విశాలాంధ్ర-తనకల్లు: శబరిమల యాత్రకు పోయి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాత్రికేయుడు భాస్కర్ రెడ్డి బెంగుళూరు హసమత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్ కుమార్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.శబరిమలై యాత్రతిరుగు ప్రయాణంలో మినీ బస్సురోడ్డు ప్రమాదంలో రెండుకాళ్లకు ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకున్న తెలుగు యువత మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి అతన్ని,అతని కుటుంబం సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు.

మాలధారణకు విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని వాసవి దేవాలయంలో ఈనెల 17, 18 వ తేదీలలో వాసవి మాల ధారణ వేసిన భక్తులు యొక్క కార్యక్రమానికి, తన వంతుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి సుప్రియ తన చేతులు మీదుగా 20వేల రూపాయల నగదులు విరాళంగా బుధవారం నగర సంకీర్తన సంఘ అధ్యక్షుడు గోపాల్ చంద్రకు అందజేశారు.

ప్రారంభమైన షటిల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని రేగాటిపల్లి రైల్వే రోడ్ ఎంఆర్సి భవన్ లో బుధవారం సెటిల్ టోర్నమెంటును అంగరంగ వైభవంగా కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఎస్ఐ రఘురాముడు, మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డే బాలాజీలు పాల్గొన్నారు. అనంతరం షటిల్ టోర్నమెంట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ,క్రీడల యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం షటిల్ టోర్నమెంట్ లో 9 మ్యాచులు జరిగాయి. ఇందులో భగవంతు రెడ్డి వర్సెస్ కృష్ణమోహన్ తలపడగా, కృష్ణమోహన్ గెలిచారు. అనంతరం నరేష్ వర్సెస్ త్రిలోక్ నాథులు తల పడగా, ఇందులో నరేష్ జట్టు విజేతగా నిలిచారు. తదుపరి సెమీఫైనల్ పోటీలో నరేష్ వర్సెస్ కృష్ణమోహన్లు తలపడగా కృష్ణమోహన్ జట్టు విజయాన్ని సాధించడం జరిగిందని కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ షటిల్ టోర్నమెంట్ ఉపాధ్యాయులను ప్రోత్సహించే విధంగా, క్రీడల యొక్క ప్రాధాన్యతను తెలిపే విధంగా, షటిల్ టోర్నమెంటు క్రీడలను నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పలు పాఠశాలలో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఉపాధ్యాయుల నడుమ ఘనంగా సంక్రాంతి పండుగలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల కరెస్పాండెంట్లు హెచ్ఎం లు సంక్రాంతి పండుగ వేడుక యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ లో పాఠశాల ఆవరణములో బుధవారం రంగురంగుల ముగ్గులతో, రకరకాల పూలతో, గొబ్బెమ్మలు, భోగిమంటలు, పాల పొంగులతో అందంగా అలంకరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు హరిదాసు నృత్యంతో కూడినటువంటిది అందరినీ అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: వైసిపి నూతన మండల కమిటీని ఎంపిక చేశారు. మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అజీజ్, శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహేష్ రెడ్డి, లింగమయ్య, వెంకటేష్ వీరితోపాటు 30 మంది కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. ఈ ఎంపికకు సహరించిన ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి కి, సత్యసాయి జిల్లా వైసీపీ కన్వీనర్ శంకర్ నారాయణకి కృతజ్ఞతలు తెలిపారు. మాపై నమ్మకం ఉంటే ఈ పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జి సుభాన్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వివిధ కేసుల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో వీలైనన్ని కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించినట్లు తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల పరిధిలోని మర్తాదు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ముదిగుబ్బ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ సాగర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో వస్తున్న వివిధ రకాల మార్పులను ఖాతాదారులు గమనించాలని, బ్యాంక్ అందిస్తున్న వివిధ డిపాజిట్లు, డిజి ఖాతా, ఆన్లైన్ ఎఫ్డి ఓపెనింగ్, ఆర్డి, సిరి 400, సిరి 666,మొబైల్ బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ పథకాలపై ఖాతాదారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల నిండిన

ప్రతి ఒక్కరూ బ్యాంకులో ఖాతా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ హర్షద్, భాస్కర్, జనార్ధన్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర-రొద్దం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం133వ రోజులో భాగంగా తురకల పట్నం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలలో ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ బుధవారం గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అపూర్వ ఘన స్వాగతం పలుకుతు పూల వర్షం కురిపించారు. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లినసందర్భంలో నవరత్నాలు సంక్షేమ పథకాలు అందుతున్నాయా ఎందుకు అందజేయడం లేదని అధికారులు విచారించి వెంటనే అర్హతలు ఉన్నవారికి సంక్షేమ పథకాలు అందజేయాలని ఆదేశించారు. తాహసిల్దార్ అనంత చారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఏ ఆర్ డి కేశవరెడ్డి, వ్యవసాయ అధికారి నివేదిత, ఎంపీపీ చంద్రశేఖర్, కన్వీనర్ తిమ్మయ్య, సచివాలయ సిబ్బంది, కలిపి సింగల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, డీలర్లు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముున్సిపల్ సహాయ కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ సహాయ కమిషనర్ గా కె.వి. మధుసూదన్ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. వీరు నందికొట్కూరు కమిషనర్ గా ఉంటూ, బదిలీగా ధర్మవరం కు రావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పురపాలక సంఘ అభివృద్ధికి తన వంతుగా తాను కృషి చేస్తానని, వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికై బాధ్యతగా ఉంటానని తెలిపారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మేనేజర్ ఆనంద్, కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-నల్లచేరువు రూరల్: మండల పరిధిలోని కె.పూలకుంట, దామవాండ్ల పల్లి లో నేడు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి పాల్గొంటారని,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమంను జయప్రదం చెయ్యలని ఎంపీపీ రమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

చెరువులకు చేపల వేలం పాట

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని పి బ్యాడిగేరా వడగుంటపల్లి, కెంకర గ్రామాల చెరువులో చేపల పెంపకానికి గురువారం ఉదయం 10 గంటలకు పి.బ్యాడిగర గ్రామ సచివాలయంలో వేలపాటు కార్యక్రమం ఉం టుందని, కావున పాల్గొనేవారు 5,000 రూపాయల ధర వత్తును చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి పణిరాజు తెలిపారు.

సజావుగా ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ధర్మవరం క్లస్టర్ పరిధి లోగల అంగన్వాడి టీచర్ల ఇంటర్వ్యూలు సజావుగా నిర్వహించినట్లు ఆర్డిఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం క్లస్టర్ పరిధిలో అంగన్వాడి టీచర్ల పోస్టులు ఆరు, మినీ అంగన్వాడీ టీచర్ల ఒకటి, హెల్పర్లు పోస్టులు ఐదు, మొత్తం వేసి 12 పోస్టులకు గాను 30 మంది మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమ నిబంధనల ప్రకారం ఇంటర్వ్యూలను నిర్వహించామని తెలిపారు. సిడిపిఓ లక్ష్మి, డిప్యూటీ డి ఎం ఎన్ హెచ్ ఓ సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

పచ్చ మీడియా రాతలపై ఫిర్యాదు చేస్తాం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాయలసీమ వెనుకబాటుతనాన్ని పేదరికాన్ని పచ్చ మీడియా వక్రీకరించి పచ్చ రాతలు రాయటం హేయమైన చర్య అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల కార్యాలయంలోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేరం చేయడం, నేరం కాదనే ఆలోచనను పరిటాల రవి నుంచి పుణికి పుచ్చు కున్నారన్నారు. చెన్నేకొత్తపల్లిలో పాదయాత్ర ఫెయిల్ కావడంతో ఆటోను వారే తగలపెట్టి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేయటం మరీ దారుణం అన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు లక్షల కోట్లు దోపిడీ చేసి ఆ డబ్బు మదంతో రాయలసీమ పేదరికం, వెనుకబాటు తనాన్ని హేళన చేస్తూ పచ్చమీడియా రాతలు రాస్తోంది. ఆంధ్రజ్యోతి కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మా

మనోభావాలు దెబ్బతిన్నాయి. కాబట్టి ఆంధ్రజ్యోతి సంపాదకీయుడు,యాజమాన్యంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు.

పాదయాత్ర ఫెయిల్ కావడంతో ప్రజద దృష్టిని మళ్లించే ప్రయత్నం

ఇటీవల ముష్టికోవెల నుంచి చెన్నేకొత్తపల్లి వరకు పరిటాల సునిత చేపట్టిన పాదయాత్ర ఫెయిల్ కావడంతో వారి వైఫల్యం పైన ప్రజల్లో చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు టిడిపి కార్యకర్త ఆటోను ఆయనే తగలబెట్టుకుని వైఎస్ఆర్‌సిపి శ్రేణులపై బురదజల్లే ప్రయత్నం చేశారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి

విశాలాంధ్ర-పెనుగొండ: శ్రీ వడ్డే ఓబన్న 216 వ జయంతి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధుడు, యోధుడు వడ్డే ఓబన్న 216 వ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ జయంతి కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగా వరిగి సోమందేపల్లి మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దయ్య, రవి శంకర్, కొల్లుకుంట అంజిన్నప్ప, వడ్డే శ్రీనివాసులు వడ్డే హనుమయ్య, రఘువీర చౌదరి, రామలింగ, జావీద్, పోతిరెడ్డి, బోయ గాయత్రి, వడ్డెర కులస్థులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో వడ్డెర మండల అధ్యక్షుడు కిష్టప్ప అధ్యక్షతన ఘనంగా వడ్డే ఓబన్న 216 వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వడ్డెర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల జయరాం పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి, భారీ కేక్ ను కట్ చేసి నివాళులు అర్పించారు.కులాలకు,పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు మాట్లాడు తూ తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన స్వాతంత్రోద్యమం తొలి తరం నాయకుల్లో అగ్ర గన్యుడని, వీరోచిత పోరాట యోధుడు వడ్డే ఓబన్న అని పేర్కొన్నారు. ఈయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, ఓబన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఆయన స్ఫూర్తితో వడ్డెర సమాజం మొత్తం ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకుందామని, వడ్డెర సామాజిక వర్గం గౌరవం మరింత ఇనుమడించేలా కృషి చేయాలని జయరాం,కిష్టప్ప పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ కవిత శంకర్ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్, రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, బిజెపి కార్యదర్శి సుబ్బిరెడ్డి,తిరుపాల్,గోవిందరాజు,మాజీ ఎంఎ పీ రామచంద్ర,టైలర్‌జయరాం, గంగాధర్, రామ్‌లాల్, సుధాకర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బత్తలపల్లి: రేనాటి వీరుడు తొలి స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న వేడుకలు బత్తలపల్లిలో నాలుగు రోడ్ల కూడలిలో నిర్వహించారు. బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ. మైనార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకుడు గోగుల మూర్తి ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటం ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రజల నుండి పీడిస్తున్న శిస్తుకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో వీరోచితంగా పోరాడిన వీరుడని ఆ సంఘం నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ దేరంగులప్రతాప్, దేరంగుల చంటి, స్టోర్ డీలర్ గోగుల వన్నూరయ్య,దేరంగుల అశోక్, శంకర్, రాజా, హరి, మహేష్, మారుతి,గంగయ్య, రమేష్, గోగుల బుజ్జప్ప, ప్రశాంత్, తదితరులు పాల్గొని మిఠాయిలు పంచుకున్నారు.

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో బుధవారం వడ్డెర్ల కులస్తుల ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న216 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న వడ్డెర కులస్తులు హాజరై ఓబన్న చిత్రపటాన్ని సుందరంగా అలంకరించి, రథం పై కూర్చుండబెట్టి పురవీధుల గుండా డప్పుల వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వడ్డెర కులస్తులు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, మొట్టమొదటి స్వాతంత్ర పోరాటాల్లో పాలుపంచుకున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ నేపథ్యంలో హాజరైన వారందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజినప్ప, శివ కుమార్, విశ్వనాథ్, శ్రీదేవి, ఆదినారాయణ, వెంకటేష్, చంద్ర, గంగాధర్, నారాయణప్ప, కృష్ణమూర్తి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

విశాలాంధ్ర-కొత్తచెరువు: స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను కొత్తచెరువులో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పెద్దమ్మ ఆలయంలో వడ్డెర సంఘం నాయకులు వడ్డేర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి పురవీధుల గుండా ర్యాలీగా పుట్టపర్తి రోడ్డు నందు ఓబన్న చిత్రపటాన్ని ఉంచి తిరుమల డిఎస్పి వేణుగోపాల్ వడ్డెర్లు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సర్వ సైన్ అధ్యక్షునిగా ఉండి బ్రిటిష్ వారిని ఎదిరించి తరిమికొట్టారన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేశారన్నారు. వడ్డెర్లు ఐకమత్యముతో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. వడ్డేరులను ఎస్టీల గాను గుర్తించాలని, రాజకీయ ప్రాధాన్య కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పాపన్న, సత్రం కాడ వెంకటేశు , నారాయణ, భాస్కర, వెంకట్రాముడు, బళ్లారి బాబు, శ్రీనివాసులు, వలిపి శ్రీనివాసులు మరియు వడ్డెరలు పాల్గొన్నారు.

వేలం పాటలో2.51లక్షల ఆదాయం

విశాలాంధ్ర - అగళి : మండల కేంద్రమైన అగళి చెరువులో చేపలు పెంపకానికి బుధవారం వేసిన వేలం పాటలో పంచాయతీ కి 2.51 లక్షలు ఆదాయం సమాకూరింది. స్థానిక శంకరలింగేశ్వరా స్వామి దేవాలయంలో నిర్వహించిన వేలంలో కోడిపల్లి గ్రామానికి చెందిన కామరాజు 2.51లక్షలకు వేలం పాటు దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. ఈకార్యక్రమంలో లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, ఉప సర్పంచ్ మంజునాథ్, మండల కో ఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్, మండల ఉపాధ్యక్షుడు గాయత్రి హేమంత్ రాజు, ఈ ఓ ఆర్ డి పద్మ తదితరులు పాల్గొన్నారు .

వైసీపీ మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: వైసీపీ నూతన మండల కమిటీని ఎంపిక చేశారు మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులుగా అజీజ్ శివారెడ్డి ప్రధాన కార్యదర్శిగా మహేష్ రెడ్డి లింగమయ్య వెంకటేష్ వీరితోపాటు 30 మంది కమిటీ సభ్యులను ఎంపిక చేశారు ఈ ఎంపికకు సహరించిన ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి కి సత్యసాయి జిల్లా వైసీపీ కన్వీనర్ శంకర్ నారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు మాపై నమ్మకం ఉంటే ఈ పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు

లాల్ బహుదూర్ శాస్త్రి కి ఘన నివాళి

విశాలాంధ్ర-కొత్తచెరువు: భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి కి మండల కేంద్రమైన కొత్తచెరువులోని గ్రంథాలయంలో అధికారులు, పాఠకులు ఘన నివాళి అర్పించారు. గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో లాల్ బహుదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయాల అధికారి జయరాం మాట్లాడుతూ లాల్ బహుదూర్ శాస్త్రి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని గాంధీ, నెహ్రూలకు అత్యంత నమ్మకమైన వ్యక్తిగా గుర్తింపు పొందాడని, స్వాతంత్ర ఉద్యమంలో తొమ్మిది సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపారన్నారు. నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే మంత్రిగా పనిచేసే, నెహ్రూ మరణాంతరం దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 1965లో ఇండో, పాక్ యుద్ధంలో దేశాన్ని సమర్థవంతంగా నడిపారని, ప్రధాని పదవి చేపట్టే నాటికి దేశం తీవ్రమైన ఆహార సంక్షోభంలో ఉండటం వల్ల వ్యవసాయ విప్లవానికి బాటలు వేసి జై జవాన్ జై కిసాన్ నినాదంతో దేశ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. 1966 జనవరి 11వ తేదీన తాస్కెంట్ ఒప్పందంపై సందర్భం చేసిన, కొద్ది గంటల్లోనే లాల్ బహుదూర్ శాస్త్రి మన్నించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు మొహమ్మద్ ,రామాచారి, వెంకటప్ప కృష్ణప్ప, వెంకటరమణప్ప, తదితరులు పాల్గొన్నారు